## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell:9247819181, 8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 27 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## జమ్మికుంట తహసిల్దార్ విజయ బదిలీ



కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసిల్దార్ విజయ బదిలీపై మహబూబాద్ జిల్లాకు వెళ్లారు. గత పార్లమెంటు ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుండి బదిలీపై వచ్చిన విజయ తక్కువ సమయం లోనే బదిలీపై వెళ్లడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అయితే పార్లమెంట్ ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి తాహసి ల్దారుగా ఆమె బాధ్యతలు స్వీకరించి తక్కువ సమయంలోనే అందరి మన్ననలు పొందారు. శు క్రవారం బదిలీపై వెళ్లిన తహసిల్దార్ విజయకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్, నదీమ్,సిబ్బంది అనిల్, నవీన్, తిరుపతి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన భారత్..



భారత ప్రధాని నరేంద్ర మోడీ రష్యా పర్యటనకు సంబంధించి అమెరికా అధికారి చేసిన వ్యాఖ్యలపై కేంద్రం స్పందించింది. ప్రధాని మోడీ రష్యా పర్యటనకు ఎంచుకున్న సమయం సరైంది కాదని అమెరికా అధికారి అన్న సంగతి తెలిసిందే.దీనికి బదులిస్తూ.. అన్ని దేశాలకు పరస్పరం ద్వైపాక్షిక సంబంధాలను నిర్ణయించుకునే స్వేచ్ఛ ఉందని భారత ప్రభుత్వం తేల్చి చెప్పింది. రష్యాతో తమకున్న దీర్ఘకాలిక సంబంధాలను ప్రస్తావించిన విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్.. భారత్‌కు రష్యాతో పరస్పర ప్రయోజనాలపై ఆధారపడిన సుధీర్ఘ బంధం ఉందని అర్థం చేసుకోవాలి.ఎల్లలులేని ప్రపంచంలో అన్ని దేశాలకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉంది. ప్రతి ఒక్కరూ ఈ వాస్తవాలను గుర్తెరిగి, అభినందించడం చాలా అవసరమని అన్నారు. ఈ వారం ప్రారంభంలో యూఎస్ కాంగ్రెస్ సందర్భంగా దక్షిణ, మధ్య ఆసియా సహాయ కార్యదర్శి డొనాల్డ్ లూ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఇటీవల మాస్కో పర్యటనపై నిరాశను వ్యక్తం చేశారు.

## తెల్లాపూర్- కరీంనగర్ రైల్వే లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయండి




తెలంగాణలోని తెల్లాపూర్- కరీంనగర్ రైల్వే లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి మెదక్ ఎంపీ రఘునందన్? రావు విజ్ఞప్తి చేశారు.లోక్‌సభలో జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. తాను ఎంపీగా ఉన్న మెదక్ నుంచి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేశారు. తెల్లాపూర్- పటాన్‌చెరు- సంగారెడ్డి- జోగిపేట్- మెదక్- రామాయణ్‌పేట్- సిద్దిపేట- కరీంనగర్ మీదుగా 225 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణానికి 1980లో ఇందిరా గాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు.కానీ, గత 44 ఏండ్లలో తెల్లాపూర్- పటాన్‌చెరుకు కేవలం 9 కిలోమీటర్ల రైల్వే లైన్ మాత్రమే పూర్తయిందన్నారు. అయితే, ఈ రూట్‌లో ఆదాయం లేదని మూడు నెలలకే రైల్‌ను బంద్ చేశారని పేర్కొన్నారు. సర్వే పూర్తి చేసుకున్న తెల్లాపూర్- కరీంనగర్ రైల్వే లైన్‌కు సంబంధించి 1980లోనే సర్వే పూర్తయిందని, వెంటనే ఈ రైల్వే లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. తన నియోజకవర్గంలోకి సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఇప్పటి వరకు రైల్వే స్టేషనే లేదన్నారు.

## మరో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం...




**-సీఎం రేవంత్ రెడ్డి...**

మరో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వట్టినాగులపల్లిలో ఫైర్ మెన్ ల పాసింగ్ ఔట్ పరేడ్ కు చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు రేవంత్.483 మంది ఫైర్ మెన్ అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. యువత ఆకాంక్షలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కొలువుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. గడిచిన పదేళ్లలో ఉద్యోగాల కోసం యువత ఎదురు చూసిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 31 వేల మందికి నియామక పత్రాలిచ్చాం.. మరో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు రేవంత్.ఏ విపత్తు జరిగినా ముందుండేది ఫైర్ సిబ్బందేనన్నారు సీఎం రేవంత్. విద్య,వ్యవసాయం,యువతకు బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించామని చెప్పారు. అన్నదాతకు మరింత అండగా ఉండాలని బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విద్య, వైద్యం, ఇరిగేషన్ కోసం ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతం ఎపుడు వస్తుందో తెలియకపోయేది..ఇపుడు ప్రతి నెల ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతం ఇస్తున్నామని చెప్పారు. కొలువుల కోసం నిరుద్యోగులు ఆందోళన చేయాల్సిన అవసరం లేదన్నారు రేవంత్. ఏ ఇబ్బంది ఉన్నా..మంత్రులు, ఉన్నతాధికారులను ఎప్పుడైనా కలవొచ్చని చెప్పారు రేవంత్.

## పంచాయితీ ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోండి: సీఎం రేవంత్ రెడ్డి



- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక ఇవ్వండి...
- ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశాలు...

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 27, (మనవార్త)** రాష్ట్రంలో సాధ్యమైనంత తొందరగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ సైతం నిర్దిష్ట గడువులోగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు ఎదురవుతున్న ఆటంకాలను ముఖ్యమంత్రి అధికారులను ఆరా తీశారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి కొత్త ఓటర్ల జాబితా రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందాల్సి ఉందని అధికారులు వివరించగా, జాబితా రాగానే వెంటనే ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో పంచాయతీ సంస్థల ఎన్నికల నిర్వహణ, అవసరమైన కార్యాచరణపై ముఖ్యమంత్రి సచివాలయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు సీతక్క,పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి,బీసీ కమిషన్ చైర్మన్ వకుళాంబరం కృష్ణమోహన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,అడ్వకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి,పలువురు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## రాజకీయాలు మాని రైతులను ఆదుకోవాలి



**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను ధాన్యాగారంగా మార్చామని.. వరదను తట్టుకొని మేడిగడ్డ నిలబడిందని, అలాంటి ప్రాజెక్టు నుంచి ఎనిమిది నెలలుగా నీరు లిఫ్ట్ చేయకుండా పంట పొలాలను, ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి కన్నెపల్లి పంప్హౌస్, మేడిగడ్డ బ్యారేజ్ను పరిశీలించేందుకు వెళ్తూ గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ)ని పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంలో ఏర్పడిన చిన్న లోపాన్ని సాకుగా చూపి ప్రాజెక్టుకు ఒక విఫలయత్నంగా చూపే ప్రయత్నం చేశారన్నారు. కాళేశ్వరం నుంచి ప్రతిరోజూ లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వృథాగా పోతున్నా లిఫ్టు చేయడం లేదని వాపోయారు. లోయర్ మానేరు డ్యాం, మిడ్ మానేరు సహా ప్రాజెక్టులు ఎండిపోయాయని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రాజెక్టులతో పాటు మేడిగడ్డను పరిశీలించేందుకు వచ్చినట్టు చెప్పారు. 10లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని మేడిగడ్డ నిలబడిందని చెప్పారు. కానీ, లక్షలాది మంది రైతుల ప్రయోజనాలను సీఎం రేవంత్రెడ్డి పణంగా పెట్టి పంట పొలాలను ఎండబెడుతున్నారని ఆరోపించారు. ఎస్సారెస్పీలో 90టీఎంసీలకు కేవలం 24టీఎంసీలు, ఎల్ఎండి, మిడ్ మానేరులో ఐదు టీఎంసీల నీరు మాత్రమే ఉందన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపితే రైతుల అవసరాలతో పాటు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాలు తీరుతాయని తెలిపారు. కేసీఆర్ ను బదనాం చేయాలని ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మేడిగడ్డ మేడిపండు అని, లక్షల కోట్లు కొట్టుకు పోయాయని చేసిన ప్రచారాలన్నీ ఉత్తివేనని తేలాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎండుతున్న ప్రాజెక్టులు, మండు తున్న రైతుల గుండెల బాధలను శాసనసభలో ఎండగడతామని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలతో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచనతో ప్రాజెక్టు సందర్శనకు వచ్చామ న్నారు. రాజకీయాలు వదిలే యండి, ఎన్నికలు అయిపో యాయి.. రైతుల జీవితాలతో చెలగాటమడొద్దని సీఎం రేవంత్రెడ్డికి సూచించారు. శుక్రవారం కన్నెపల్లి, మేడిగడ్డను సందర్శించి, కాళేశ్వరం దర్శనం చేసుకుంటామని, వీలుంటే అన్ని ప్రాజెక్టులూ సందర్శిస్తామని చెప్పారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## రోడ్ల నిర్మాణ విషయమై సర్కారు ప్రత్యేక శ్రద్ధ



రాష్ట్ర లైఫ్లైన్గా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డుకు తాజా బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.1525 కోట్లు కేటాయించింది. ఇప్పటికే అలైన్మెంట్తోపాటు కేంద్ర ప్రభుత్వం అన్ని అనుమతులను ఇచ్చిన సంగతి తెలిసిందే. భూసేకరణ చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఆర్ఆర్ఆర్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 2024-25 నిధులు ఇచ్చింది. ఈ నిధులు భూసేకరణ, మౌలిక వసతులకల్పన కోసం ఖర్చుచేయనునఆనరు. ఈ రోడ్డు నిర్మాణ విషయమై సర్కారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేక కారిడార్,స్మార్ట్ సీటీలు, క్లస్టర్లు ఏర్పాటుచేయడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నది. తొలుత నాలుగు లేన్లతో ప్రారంభించి ఎనిమిది లేన్లుగా విస్తరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. దాదాపు 347.6 కిలోమీటర్ల మేర ఆర్ఆర్ఆర్ను నిర్మించనున్నారు. ఉత్తర భాగం నిర్మాణానికి రూ.13.522 కోట్లు, దక్షిణ ప్రాంతాభివృద్ధికి రూ.12,980 కోట్లు వ్యయం చేయనున్నారు. ఇదిలావుండగా పంచాయతీరాజ్ రోడ్లకూ ప్రభుత్వం నిధులను కేటాయించింది.ఆర్అండ్బీ రోడ్లకు నూతన పాలసీ రోడ్లు, భవనాల శాఖ రోడ్ల కోసం సైతం రూ.5,790 కేటాయించడం గమనార్హం. రాష్ట్రంలో సమగ్ర రహదారుల విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వ భావిస్తున్నది. దీనిలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ నుంచి మండల కేంద్రానికి తారురోడ్డు వేయడం, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు లేన్ల రహదారుల నిర్మాణం, జిల్లా కేంద్రం నుంచి రాజధాని హైదరాబాద్ను అనుసంధానించేలా హైవేల నిర్మాణం చేయడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశం. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించే పనిలో రోడ్లు, భవనాల శాఖ నిమగ్నమై ఉంది.

## మల్లారం గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ




**వేములవాడ, జూలై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మల్లారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి కర్ని రాజమల్లు మరియు మల్లారం లచయ్య చెక్ లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ అధ్యక్షులు వాకులబరణం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సహాయం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులబరణం శ్రీనివాస్ ,కొమ్ము రాధాకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు,మల్లారం మాజీ ఉప సర్పంచ్ కొంపల్లి శ్రీకాంత్, కుప్పరి ఎల్లారెడ్డి,బట్టు హరీష్, బుర్ల అనిల్ , కొమ్ము లింగం, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోను క్యాన్సర్ భాదితునికి 15 వేల ఆర్థిక సాయం అందజేత



**వేములవాడ జూలై 26 ( మన వార్త ప్రతినిధి)** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండపల్లి కేసీఆర్ నగర్ కు చెందిన గాజుల సూర్య అక్షయ్ బోను క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా అతని చికిత్స నిమిత్తం బాధితులు తల్లిదండ్రులు రమేష్ కళ్యాణి లకు మై వేములవాడ ట్రస్ట్ వారు 15000 ఆర్థిక సహాయాన్ని దాతల అందించిన సహకారంతో సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ చేతుల మీదుగా అందించారు.సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ మాట్లాడుతూ, వేములవాడ నుండి సిరిసిల్లకు వచ్చి బాధిత కుటుంబానికి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్, గొండహొ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ఆలయ ఉద్యోగుల బదిలీలు నిలిపి వేయాలి..



**-ప్రభుత్వాన్ని కోరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి...**

**వేములవాడ, జూలై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో పని చేస్తున్న ఉద్యోగుల బదిలీలు వెంటనే నిలిపి వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆలయంలోని ఉద్యోగులు ఇక్కడ పనిచేస్తూ, స్థానికంగా స్థిరపడి, వారి పిల్లలను చదివిస్తున్నారు. ఇప్పుడు మధ్యంతరంగా బదిలీలు చేపట్టడం వలన ఉద్యోగులు, వారి కుటుంబీకులు చాలా ఇబ్బందులకు గురవుతారని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బదిలీలు వెంటనే నిలిపి వేయాలని ఆయన అన్నారు ఉద్యోగులకు చెల్లించే వేతనాలు సైతం ఆలయ హుండీ ఆదాయం తోనే చెల్లిస్తున్నారని, ప్రభుత్వ పరంగా ఆలయ ఉద్యోగులకు కల్పించాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి, బదిలీలు వెంటనే నిలిపి వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26 (మన వార్త ప్రతినిధి )** సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా కొత్తగూడెం పట్టణం, ఒకటోవార్డు, బూడిదగడ్డ శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆషాఢమాసం బోనాల జాతర సందర్బంగా జరిగిన అమ్మవారి రథోత్సవంలో పాల్గొని బోనాల జాతర ఉత్సవాలు జరుపుకోవడం మానవ సంబంధాలు మెరుగుపడేందుకు సాంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలిపిన సాబీర్ పాషా కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, 1వ వార్డు సీపీఐ కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, పట్టణ నాయకులు గోనె సురేష్, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పలు తప్పేది ఎన్నడూ..



**-గుంతలలో ప్రజలు ఇక్కట్లు...**

**-శాశ్వత పరిష్కారం చేయాలి...**

**జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):** గుంతలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు.జమ్మికుంట పట్టణం బస్టాండ్ సమీపంలోని ఆర్ ఓ బీ వంతెన ప్రారంభంలో వంతెనకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహన దారులకు,పాదచారులకు ఇబ్బందిగా తయారయ్యాయి.ఇటీవల గుంతలలో నామమాత్రంగా మట్టి నింపి చేతులు దులుపుకున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతలలోని మట్టి వరదకు కొట్టుకు పోయింది. దీనితో కథ మొదటికొచ్చింది. వర్షం నీరు గుంతలలో నిలిచి గుంతల లోతు తెలియక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతలో పడిన వాహనాలు రిపేర్లు వస్తున్నాయి.ఒకపక్క కొండూరు కాంప్లెక్స్ నుంచి వచ్చే వాహనాలు,మరోపక్క వంతే పై నుండి వచ్చే వాహనాలు ఒకే చోట కలిసే చోటు కావడం ప్రక్కనే మురికి కాలువల తెరుచుకొని వుండటంతో ప్రమాదం పొంచి ఉంది.వివిధ పనుల నిమిత్తం వెళ్లే పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు.ఎప్పటికప్పుడు మొక్కుబడిగా గుంతలను మట్టితో నింపి మరచిపోతున్నారని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో ఇలాంటి సమస్య తలెత్తడం మున్సిపల్ అధికారులకు, పాలక మండలికి కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. పెను ప్రమాదం జరగక ముందే సమస్య పునరావృతం కాకుండా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చేయాలని వాహనదారులు,పాదచారులు కోరుతున్నారు.

## సబ్బండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్..



**-ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట**

**-మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్**

**వేములవాడ, జూలై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ సబండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్ గా తెలంగాణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ శుక్రవారం వట్టెములలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్లో విద్యా వైద్య వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూనే విద్యుత్ సంక్షేమ ఐటీ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ అని గతంలో బీసీలకు కేవలం ?4,000 కోట్లు కేటాయించి ఒక్క పైసా ఖర్చు చేయని బిఆర్ఎస్ సర్కార్ ను చూసామని అలాగే ఎస్టి ఎస్సి సంక్షేమానికి పెద్దపీట వేసిందని రైతన్నలు సల్లగా ఉంటేనే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని నమ్మిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఏకంగా 72 వేల కోట్లు కేటాయించడం శుభ పరిణామం అని వ్యవసాయ అనుబంధమైన నీటిపారుదలకు 26 వేల కోట్లు కలుపుకుంటే దాదాపు లక్ష కోట్లు అన్నదాతల కోసమే కేటాయించాలని వారన్నారు. రైతు రుణమాఫీ తో పాటు రైతు భరోసావ్ వారికి బోనస్ సబ్సిడీ విత్తనాలు పరికరాలు రైతు బీమా తోఅదనంగా పంట బీమా కూడా ప్రభుత్వ భరిస్తుంది.గ్యాస్ సబ్సిడీ గృహజ్యోతి పథకాలకు ప్రత్యేక కేటాయింపులు చేస్తూనేఉపాధి కూలీలకు ఏటా 12 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. అలాగే నూతన గృహ నిర్మాణం కొరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించబోతున్నారని తెలిపారు గత ప్రభుత్వం బడ్జెట్ అంకెలు మాత్రమే కనబడ్డాయని కానీ కేటాయింపు ఏమాత్రం చేయలేదని సొంత వాళ్లకు పళ్లెంలో వడ్డించి ఇతరుల చేతిలో ప్రసాదం మాదిరిగా ఇస్తూ వివక్ష చూపించిందని ఎద్దేవా చేశారు మొత్తానికి ప్రజా ప్రభుత్వము అంటే ప్రజా ఆమోదిత నిర్ణయాలు కేటాయింపులు చేసే అమ్మలాంటి కాంగ్రెస్ తోనే సాధ్యమని మరోసారి నిరుపితమైందని జన రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్ తదితరులు ఉన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా యువ ఫౌండేషన్ ఘన నివాళి



**-అమరవీర సైనికుల త్యాగాలను మరువకూడదు...**

**వేములవాడ జూలై 26 ( మన వార్తా ప్రతినిధి)** వేములవాడ పట్టణానికి చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాకిస్తాన్ తో జరిగిన యుద్ధం లో 1999 జులై 26 న సాధించిన విజయానికి గుర్తు గా కార్గిల్ విజయ్ దివస్ జరుపుకోవటం జరుగుతుంది.యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యుద్ధం లో మరణించిన వీర సైనికుల కు నివాళిగా క్రొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్బంగా కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ 1999 లో జరిగిన యుద్ధం గురించి వివరిస్తూ వారికి ఘన నివాళులు అర్పిస్తూ,వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ప్రజల కు ఆర్మీ యొక్క గొప్ప తనం వారి ప్రాణ త్యాగం గురించి తెలిసేలా చేయటం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని, దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న సైనికుల త్యాగాలను మరువకూడదు అని, దేశ సేవ కోసం యువత ఆర్మీ, పోలీస్ లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్నివీర్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాల కోసం శిక్షణ తీకుంటున్న అభ్యర్థులు మరియు మార్నింగ్ క్రికెట్ క్లబ్ సభ్యులు, సాయినగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## దళితులకు న్యాయం చేయాలి...



**- మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు**

**భద్రాది కొత్తగూడెం జిల్లా జులై 26 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మాదిగ జే.ఏ.సి.ముఖ్యనాయకుతో సమావేశం అయ్యిన మోదుగు.జోగారావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా,మంథని లోని ఆర్మూర్ గ్రామంలో దళితుల భూములు అక్రమంగా కాజేయాలని అగ్రకులాల వక్రబుద్ధిని సాగనీయక,ఆ భూములకు అడ్డం తిరిగిన దళితులను దాదాపు 100 కుటుంబాలను ఊరు నుంచి వెలి వేస్తున్నాము అని చాటింపు వేసి, నిత్యావసర సరుకులు అందకుండా, ఆటో లాంటి రవాణా సౌకర్యాలు లేకుండా చేస్తూ అత్యంత పాశవికంగా ప్రవర్తిస్తూ,కుల వ్యవస్థను ప్రోత్సహిస్తూ,కుల అహంకారంతో దళితుల పట్ల వివక్ష చూపుతూ ఆర్మూర్ గ్రామంలోని అగ్రవర్ణ పెత్తందారులపై యస్.సి.,యస్.టి., కేసు బుక్ చేసి, దళితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరిన మోదుగు.జోగారావు.ఈ సమావేశంలో భీమ్ రావు,సందీప్,వెంకన్న, సుందర్,దిలీప్,నరేష్ తదితరులు పాల్గొన్నారులి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట బిల్డింగ్ వర్కర్స్ ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26( మన వార్త ప్రతినిధి )** బిల్డింగ్ వర్కర్స్ అడ్డాల వద్ద షెడ్లు వాష్రూమ్స్ ఏర్పాటు చేయాలి ఏఐటీయూసీ డిమాండ్ కలెక్టరేట్. కొత్తగూడెం వద్ద ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేయటం జరిగింది.ఈ ధర్నా లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచెర్ల జమలయ్య. జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరిధిలో భవన నిర్మాణం కార్మికుల కష్టం లేనిదే అభివృద్ధి పనులు జరగవని ప్రతి అభివృద్ధి పనులు లో నూతన భవన నిర్మాణం లో అష్ట కష్టాలు పడి రెక్కల కష్టం తో జీవిస్తున్న కార్మికులకు చెందాల్సిన సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వం పక్క దారి పట్టిస్తున్నారు అని ఆరోపించారు. మరణించిన కార్మికులకు రావాల్సి క్లయిమ్స్ పెండింగ్ లో నెలలు భట్టి ఉన్నాయి అని అన్నారు, నూతన కార్డు కు బయోమెట్రిక్ సిస్టమ్ వలన ఆన్ లైన్ సమస్యలు వస్తునందున పాత విధానం లో కార్డు లు తక్షణం అందించాలని కోరనారు. ప్రమాదం బీమా 10 లక్షలు. సహజ మరణం కు 5 లక్షలు. హెల్త్ కార్డు లు. ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా ధర్నా లో బిల్డింగ్ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు. సురేంద్ర రెడ్డి. రాజేష్. కృష్ణ. శ్రీనివాస్. వినోద్.గోవింద్. కుందా రావు. చంద్ర మొవలి. రాజు. బిక్ష పతి,తదితరులు పాల్గొన్నారు.

## తోటి వికలాంగురాలుపై అభిమానం చాటుకున్న మరో వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ జూలై 26 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన (ఆర్టిస్ట్- సోషల్-ఆక్టివిటీస్) డాక్టర్ పద్మావతి అక్కపై అభిమానం చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన వికలాంగుడు ఓదెల నరేష్ వేములవాడ పట్టణంలో గత పది సంవత్సరాలుగా ఒక అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు.ఈరోజు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన సోషల్ ఆక్టివిటీస్ డాక్టర్ పద్మావతి అక్క పై అభిమానంతో వారి వెంట ఉండి దర్శనం అనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో స్వామివారి వస్త్రంతో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్ వికలాంగురాలైన డాక్టర్ పద్మావతి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉండాలని మనస్ఫూర్తిగా వేములవాడ రాజన్న ను కోరుకున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్ డాక్టర్ పద్మావతి వెంట స్వప్న, హేమలత, శ్రీ విద్య, మమత, నగేష్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి...



**- చైర్మెన్ రాజేశ్వరరావు...**

**జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):** పండ్ల,పూల మొక్కలు పంపిణీ చేసిన చైర్మెన్.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు వార్డు ప్రజలకు పండ్ల, పూల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా చైర్మెన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కలను సంరక్షించాలని చెప్పారు.అదేవిదంగా వర్షాకాలం దృష్ట్యా ఇంట్లో ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు.పచ్చదనంతో పరిసరాలు పరిశుభ్రంగా వుంటేనే ఆరోగ్యవంతంగా వుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ కేంద్రాల సేవలపై మహిళలకు అవగాహన కల్పించాలి



**– హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**హన్మకొండ మనవార్త ప్రతినిధి. కొడెపాక శ్రీకాంత్ (జూలై 26)**

సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలలో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు.శుక్రవారం ఎక్సైజ్ కాలనీలో ఉన్న హనుమకొండ జిల్లా సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సఖి కేంద్రాలు అందిస్తున్న సేవల కు ప్రచారం కల్పించి మహిళలలో అవగాహన కల్పించాలని సూచించారు. సఖి – వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం,తాత్కాలిక వసతి, న్యాయ సహాయం,పోలీస్ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మరియు తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్ లను కూడా ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు,హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు. ఈ సఖి కేంద్రాన్ని సంప్రదించడానికి మహిళా హెల్ప్ లైన్,ఆడపిల్లల హెల్ప్ లైన్లు ఉన్నాయని ఈ సందర్బంగా ఆమె అన్నారు

## పాండురంగపురం హైస్కూల్లో మొక్కలు నాటిన గ్రామ పెద్దలు



**భద్రాది కొత్తడం జిల్లా జులై 26 (మన వార్త ప్రతినిధి)**

పాండురంగాపురం హైస్కూల్లో పూల చెట్లు నాటుట కార్యక్రమం జరుగుచున్నది కావున గ్రామ పెద్దలు మాజీ పెద్దమ్మ గుడి ధర్మకర్త ఆడెపు చిన్న వెంకటరామయ్య ఈ సి గారు పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్ గారు విజిఎస్ వీరన్న గారు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను గారు పంచాయతీ వర్కర్ లు ఆడెపు సురేష్ నాగేశ్వరరావు సోమేశ్వరరావు జక్కుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుడి పై వీది కుక్క దాడి



**గంభీరావుపేట జులై 26 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట పట్టన ప్రభుత్వ ఆసుపత్రి యెరిలో వీధి కుక్కల దాడిలో లింగనపేట గ్రామ నివాసుడైన గడప లక్ష్మన్ అనె వృద్ధుడిపై విచక్షణ రహితంగా వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచినవి,సంఘటన తెలుసుకొని హుటాహుటిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యుండి హమీద్,మరియు పట్టన అధ్యక్షులు పాపగారి రాజు, సోషల్ మీడియా గౌరీ శంకర్, లు గాయపడిన వృద్ధుడిని స్తానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చెయించి, హమీద్ గారు వృద్ధుడి ఖర్చుల కోసం 1,000 రు.లు ఇచ్చి, హాస్పిటల్ డాక్టర్ ద్వారా వృద్ధుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొనిసిరిసిల్ల సివిల్ హాస్పిటల్ కు 108 అంబులెన్స్ ద్వారా పంపించడం జరిగింది, ఇ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ చాల గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి చిన్న పిల్లల్ల సైతం ప్రాణాలకు రక్షణ లెకుండా పొతుంది కుక్కల బెడద తీవ్రంగా ఉంది వీటిని నియంత్రణ మార్గం చెపట్టగలరని అధికారులకు ఫోన్ ద్వారా తెలియచేయడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఘనంగా బోనాలుపండగ



**గంభీరావుపేట జులై 26 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి.విజయలక్ష్మి గారి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో అంతర్భాగమని, భక్తులు యొక్క కోరికలు నెరవేర్చినందుకు భక్తులు దేవతకు కృతజ్ఞతలు తెలిపే పండుగ బోనాల పండుగ అని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించారని తెలిపారు.ఈ వేడుకలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ పిట్ల దాసు, శ్రీమతి బి.శ్రీవల్లి, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఆంజనేయులు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్వి.వాణి, టాస్క్ కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.శ్రావణ్ కుమార్, డాక్టర్ ఆదివిష్ణు, మనోహర్, శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్, విజయ్, మహేష్ భోధన మరియు భోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు



**జహీరాబాద్, జులై 26 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర బడ్జెట్టును నిరసిస్తూబిజెపి జహీరాబాద్ నియోజకవర్గ స్థాయి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో సంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టు అభివృద్ధికి బడ్జెట్ కేటాయించకపోవడం, సంగారెడ్డి వరకు మెట్రో లైను బడ్జెట్ ప్రతిపాదనలో లేకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం మూడు వేల కోట్లు ప్రకటించి, దేవాదాయ శాఖకు బడ్జెట్ కేటాయించకపోవడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బక్కయ్య గుప్తా, జిల్లా సహ కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, నాయకులు వైద్యనాథ్, ఓంకార్ యాదవ్, బంటు విశ్వనాథ్, శ్రీకాంత్, ఎంజి దుర్గయ్య, కిష్టన్న, మోహన్, వెంకట్, జయకృష్ణ, సీనియర్, విశ్వనాథ్ యాదవ్, పూల సంతోష్, సోమ అనిల్, ప్రశాంత్ పాటిల్, సతీష్, రాఘవేందర్ నాయక్, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాలు లేని వాహన దారులపై తగిన చర్యలు



**–ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్..**

**వేములవాడ, జులై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జిపై శుక్రవారం వాహనాల తనిఖీలు ,హెల్మెట్ ధరించని వాహనదారులకు చాలన్ ,జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు పట్టణ సిఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు,వాహన తనిఖీల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ కృష్ణ తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి-సర్వీస్ రోడ్డు మరమ్మత్తులు చేయాలి



**జహీరాబాద్, జులై 26 (మన వార్త ప్రతినిధి):** ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆ లోపు సర్వీస్ రోడ్డు కు మరమ్మత్తులు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటి సభ్యులు మహిపాల్ తదితరులు ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ప్రాంతాన్ని సందర్శించి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం జాతీయ రహదారి 65 పై నుండి దక్షిణ మధ్య రైల్వే లైన్ పై ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మిస్తున్న బ్రిడ్జ్ నిర్మాణం గత ఆరు సంవత్సరాలుగా నత్త నడకన కొనసాగుతుందనీ, ఇంతవరకు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి కాక పొగా, సర్వీస్ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ధ్వంసమైన రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో వర్షం నీరు నిండి నీటి కుంటలుగా మారాయనీ, దీంతో ఆ రోడ్డుపై సరైన మార్గం తెలియక వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్డు పై హైదారాబాద్ నుండి కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకే కాకుండా జహీరాబాద్ నియోజక వర్గాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం రోజు రాకపోకలు సాగిస్తారనీ, ఇంత ప్రాముఖ్యమున్న ఈ రోడ్డు పై ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారనీ అన్నారు. వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులు వేగవంతం చేయాలని, అంత వరకు సర్వీస్ రోడ్డు మరమత్తులు చేయాలని ఆర్ అండ్ బి జహీరాబాద్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింలు కు వినతి పత్రం అందించారు. స్పందించిన అధికారి సర్వీస్ రోడ్డు పనులు వెంటనే చేపడతామన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు..



**వేములవాడ, జులై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న ఆలయం కోసం 100 కోట్లు కేటాయించాలని కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేశారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా రాజన్న ఆలయానికి నిధులు కేటాయించకపోవడం అసమర్థ పాలనకు నిదర్శమని బిజెపి నాయకులు మండిపడ్డారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, బిల్ల కృష్ణ, నామాల శేఖర్,సగ్గు రాహుల్, నరసయ్య,కిరణ్,మోక్షిత్ అశోక్, తదితరులు ఉన్నారు.

## సి ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం..



**జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన బిజేపి నాయకులు.భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బాబు పిలుపు మేరకు ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ అధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పార్టి నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ 3500 కోట్ల రూపాయలను దళితులకు కేటాయించాల్సిన నిధులకు కోత పెట్టిన రేవంత్ రెడ్డి దళితుల పక్షపాతి అని ధ్వజమెత్తారు.అంబేద్కర్ అభయస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి ఇస్తానని మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి బడ్జెట్ లో కూడా కోత పెట్టడం ద్వారా దళితుల ఆగ్రహానికి లోను కాక తప్పదని హెచ్చరించారు.రానున్న రోజులలో దళితులు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం అని చెప్పారు.వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా దళిత మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్,రాకేష్ ఠాగూర్, అమృతలక్ష్మి అనిత,సుశీల, తూడి రవిచంద్ర రెడ్డి, యనమనగండ్ల రామస్వామి, ఊడుగుల మహేందర్,తాళ్లపల్లి తిరుపతి, గండికోట సమ్మన్న, నాగపురి విజయ్,ఇల్లందుల శ్రీనివాస్,పసునూటి రమేష్, కుమార్ ,గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం ఎస్ ఐ గా రేఖ అశోక్....



**భూపాలపల్లి, జూలై 26( మన వార్త ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లా గణపురం మండలం నూతన ఎస్ ఐ గా రేఖ అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతం లో ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ సాంబమూర్తి భూపాలపల్లి సి. సి.యస్ కి బదిలీపై వెళ్లారు. ములుగు వీ.ఆర్ లో ఉన్న అశోక్ ను అధికారులు ఇక్కడికి నియమించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అశోక్ మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తానని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు నెలకొన్న ప్రజలు నేరుగా సంప్రదించాలని సూచించారు.గ్రామాల్లో నిషేదిత గుట్కా, గుడుంబా, గంజాయి వంటి తదితర వాటిని అమ్మినా, కొన్నా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ఎస్ ఐ అశోక్ సూచించారు.అనంతరం ఎస్ ఐ అశోక్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి సిబ్బంది తో మాట్లాడారు. విధులపట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి విషయంలో పూర్తి అవగహన తో సిబ్బంది ముందుకు వెళ్లాలని సూచించారు.

## వీటీడీఏ పనుల్లో వేగం పెంచాలి సమీక్ష సమావేశంలో కలెక్టర్



**వేములవాడ, జూలై 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీటీడీఏ) పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీటీడీఏ పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీటీడీఏ పనులు ఎప్పుడు మొదలు పెట్టారు? ఎక్కడి వరకు పూర్తి అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ నిర్మాణ పనులను రూ. 12 కోట్లతో మొదలు పెట్టామని, వచ్చే నెలాఖరులోగా పూర్తి చేస్తామని టూరిజం శాఖ అధికారులు తెలిపారు. బండ్ పార్క్ పనుల్లో భాగంగా నటరాజ, సూర్య నమస్కారం విగ్రహాలు, అంఫీథియేటర్, ఇంటర్నల్ పాత్ వే, జోన్ వన్ ప్లాంటేషన్ పూర్తి కాగా, లాండ్ స్కేప్, గ్రానైట్ ఫ్లోరింగ్ తదితర పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటీడీఏ పనుల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో దాదాపు ఎకరం విస్తీర్ణంలో రూ. 2 కోట్లతో మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. వేములవాడ నియోజక వర్గంలోని తిప్పాపూర్, మారుపాకలో మోడల్ లేఅవుట్ పనులు తుది దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించి, ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. శివార్చన స్టేజ్ పనులపై సమీక్ష నిర్వహించారు.ఇక్కడ వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, టూరిజం శాఖ డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, ఎస్టేట్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ..



**జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):** పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 46 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కు లు, పెన్నులు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థికచేయుతతోపాటు సామాజిక కార్యక్రమాలు పిఎంకె ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన గణేష్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, గొడుగు రమేష్ యాదవ్, కడవెరుగు సంపత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు దెబ్బట రవీందర్, బలరాం,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాం తనిఖీ



**గంభీరావుపేట జూలై 26 మన వార్త ప్రతినిధి**గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్ గారు ఆకస్మిక తనిఖీ చేసి ల్యాబ్ ఫార్మసీ మరియు అన్ని రకాల రిజిస్టర్లు తనిఖీ చేశారు మరియు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో లింగన్నపేట ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ఓలు రమేష్ బాలచంద్రం మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# అధికారులకు ముడుపులు..?

## కొనుగోలుదారులకు ఏడుపులు...!






–మీరు కూల్చుతారు..మేము కడతాము...

–సీలింగ్ భూముల్లో యదేచ్ఛగా కొనసాగుతున్న నిర్మాణాలు...

**అమీన్పూర్, జులై 26 ( మన వార్త ):** అమీన్పూర్ 1043 సర్వేనెంబర్ గల సీలింగ్ భూములలో నిర్మించిన గృహాలను మున్సిపల్ రెవెన్యూ అధికారులు గతంలో సంయుక్తంగా కూల్చేశారు, మీరు కూల్చుడు కొత్త కాదు మేము కట్టుడు కొత్త కాదు అన్న చందంగా అక్రమ నిర్మాణదారులు వాళ్ళ పని వాళ్ళు చేసుకుంటూ పోతున్నారు, గతంలో తూతూ మంత్రంగా చర్యలు చేపట్టిన మున్సిపల్ రెవెన్యూ అధికారులు సీలింగ్ భూములలో యధావిధిగా కొనసాగుతున్న నిర్మాణాల విషయంలో నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు నాడు అక్రమమైన నిర్మాణాలు నేడు ఎలా సక్రమమయ్యాయని కూల్చివేతలు జరిగిన తర్వాత అధికారులకు నిర్మాణదారుడు భారీ ఎత్తున ముడుపులు సమర్పించుకొని ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాల విషయంలో రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మైనర్లు వాహానాలు నడిపితే చర్యలు తప్పవు..




**– వాహనాలం సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలి.**

**–సిఐ వరగంటి రవి...**

**జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):** వాహనాలు సంబందించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని జమ్మికుంట పట్టణ సీఐ రవి వాహనదారులకు సూచించారు. సిఐ ఆదేశాల మేరకు పోలీసులు పట్టణంలో వాహనాలు తనిఖీ చేశారు.నంబర్ ప్లేట్ లేని, త్రీబుల్ రైడింగ్,మైనర్ రైడింగ్,సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకొని పోలిస్ స్టేషన్ కు తరలించారు. మైనర్ పిల్లలకు, వాహనదారులకు సిఐ కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పకుండా నెంబర్ ప్లేట్ కనబడే విధంగా ఉండాలని నెంబర్ ప్లేట్ల పైన అనవసరమైన రాతలు రాయకూడదని వాహనదారులకు సూచించారు. దానితోపాటు మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేయబడతాయని అంతేకాకుండా భారీగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఒక్కొక్క ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేస్తున్నారని ఇది చట్ట వ్యతిరేకమని,ఇకపై ఎవరైనా వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా, సరైన పత్రాలు లేకుండా, ట్రిపుల్ రైడ్ చేసినా ,మైనర్లకు వాహనాలు ఇచ్చినా,మైనర్లు డ్రైవింగ్ చేసినా చట్టపరంగా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వివేక్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే మాణిక్ రావును పరామర్శించిన గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, జులై 26( మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావును తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే మాణిక్ రావును గిరిధర్ రెడ్డి తో పాటు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, పట్లోళ్ల అశ్విన్ పటేల్ లు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను కలిసి ధైర్యంగా ఉండాలని సూచించారు.

# ప్లాస్టిక్ రహిత నిర్మూలన కోసం మహిళా సంఘం ముందడుగు..



**–మహిళా సాధికారతకు జమ్మికుంట మున్సిపాలిటీలో పెద్దపీట.**

**–స్టీల్ బ్యాంక్ ఏర్పాటు.**

**జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళలు ఆర్థికంగా ఎదగాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో జీవనజ్యోతి పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయగా, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, కమిషనర్ అయాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మూలించడంలో మహిళల పాత్ర ముందుంటుందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిర్మూలించడానికి ప్రత్యేకంగా స్టీల్ వస్తువులను వాడాలని సూచించారు.ప్లాస్టిక్ రహిత నిర్మూలన కోసం పట్టణ సమాఖ్యకు చెందిన మహిళా సంఘ సభ్యులు ఒక అడుగు ముందుకేసి స్టీల్ వస్తువులను కొనుగోలు చేసి కిరాయికి ఇవ్వడం ప్రారంభించారని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల ఉపయోగంతో కలిగే అనర్థాలు,అనారోగ్యాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జీ .రాజిరెడ్డి , ఎడిఎంసి మల్లీశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు రాణి, కోశాధికారి గీత కార్యదర్శి మౌనిక, సిఎల్అర్పిలు జ్యోతి, మంజులలతో పాటు అర్పిలు, ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న యువకులను అరెస్టు చేసిన బెల్లంపల్లి పోలీసులు




**మంచిర్యాల్ జూలై 26 (మన వార్త ప్రతినిది)** గత కొంత కాలంగా చెడుఅలవాట్లకు, జల్సలకి అలవాటు పడిన యువకులు అదే క్రమములో గంజాయి త్రాగడానికి డబ్బు కోసం గంజాయి అమ్మితే వచ్చే లాభం తో మళ్ళి, మళ్లి గంజాయి కొనుక్కోవచ్చని, గత సంవత్సరం నుండి వారు ముగ్గురు కలిసి మహారాష్టలోని బల్లర్శ, చంద్రపూర్ రైల్వే స్టేషన్ లలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుక్కువచ్చి బెల్లంపల్లి లో నివాసం ఉండే గంజాయి అవసరం ఉన్న వారికి ఎక్కువ రేటుకు అమ్ముతూ సులువుగా అక్రమ మార్గములో డబ్బులు సంపాదిస్తూన్నారు. అదే విధంగా గత 15 రోజుల క్రితం బండి సూర్య తేజ, తండ్రి: రాం మూర్తి, వయసు: 18 సంవత్సరాలు, కులం :పద్మశాలి, వృత్తి: స్టూడెంట్ నివాసం: బాబు క్యాంపు బస్తి, బెల్లంపల్లి మరియు అతని స్నేహితులైన బెల్లంపల్లి కి చెందినా ఇద్దరు మైనర్ బాలురు కలిసి మహారాష్టలోని బల్లర్శ నందు గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయ్యి కిలో (500 %స్త్రీఖుఎం%) రూపాయలు 7,500/- లకు కొని అట్టి గంజాయిని బెల్ల%శీ%పల్లి లోని గంజాయి త్రాగే వారికి ఎక్కువ రేటుకు అందదా 300 గ్రాములు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసినారు. కన్నాలబస్టి లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ దగ్గర అమ్మడం కోసం ముగ్గురు కలిసి ఉండగా అదే సమయములో పోలీస్ వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు అక్కడకు వెళ్ళగా వారు పోలీస్ వారి వాహనాన్ని చూసి పారిపోవుటకు ప్రయత్నిచగ పోలీస్ వారు ని పట్టుకున్నారు. తదుపరి పోలీస్ వారు అట్టి గంజాయిని, వారి మొబైల్ ఫోన్స్ స్వాదిన పరచుకొని అట్టి ముగ్గురిని అరెస్ట్ చేసినారు. ఇందుమూలంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ నిషేదిత గంజాయిని అమ్మిన, కొన్న సేవించిన మరియు రవాణా చేసిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని, వారిని జైలుకు పంపడం జరుగుతుంది మరియు వారి పైన షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మరియు పీ.యస్. బెల్లంపల్లి 1 టౌన్ దేవయ్య గారు హెచ్చరించారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**జమ్మికుంట, జూలై 26( మన వార్త ప్రతినిధి):** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు.హెడ్ కానిస్టేబుల్ సంపత్ తన సిబ్బందితో శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నాగంపేట గ్రామ శివారులో ఒక ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఇసుక ట్రాక్టర్ కు సంబంధించిన అనుమతి పత్రాలు లేనందున ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి విలసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి వాసుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# జిల్లాలో గంజాయి తాగేవారు తస్మాత్ జాగ్రత్త...



**–గంభీరావుపేటజూలై 26మన వార్త ప్రతినిధి**

**–జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకు గంజాయి కిట్లు అందుబాటులోకి.**

గంజాయి కిట్ల సహాయంతో జిల్లాలో 08 మంది పై కేసు నమోదు, 390 గ్రాముల గంజాయి, 05 గంజాయి సిగరెట్లు స్వాధీనం.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రతి పోలీస్ స్టేషన్ లలో రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ, సిరిసిల్ల టౌన్ సి.ఐ లతో కలసి గంజాయి కిట్ల ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.జిల్లాలో గంజాయి కిట్ల సహాయంతో పరీక్షలు నిర్వహించి గంజాయి సేవించినవారు మరియు వారికి సరఫరా చేసిన 08 మందిపై కేసులు నమోదు చేసి 390 గ్రాముల గంజాయి, 05 గంజాయి సిగరెట్లు స్వాధీనం చేయడం జరిగిందని, గంజాయికి అలవాటు పడి తాగేవారు తస్మాత్ జాగ్రత్తగా ఉండలని హెచ్చరించారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విస్తృత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. జిల్లాలో గంజాయి సేవించేవారు ఇకనుంచి పోలీసుల చేతిలో తప్పించుకోలేరని హెచ్చరించారు. జిల్లాలో గంజాయి కిట్ల సహాయంతో గతంలో గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్న వారు వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందా లేదా అనే నేపథ్యంలో, అనుమాస్పదంగా తిరుగుతు కనపడిన వారిని సిరిసిల్ల, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట్, గంభీరవుపేట్ పోలీస్ స్టేషన్లలో గంజాయి కిట్స్ తో పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చిన వారిని మరియు వారికి గంజాయి సరఫరా చేసిన వారిని 08 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 390 గ్రాముల గంజాయి,05 గంజాయి సిగరెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

# ఘనంగా శ్రీ ఎల్లమ్మ దేవి జమదగ్నిల కళ్యాణ మహొత్సవం



**గజ్వేల్ జులై 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** మేదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం చందంపేట గ్రామంలో దుర్గం వారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ముందుగా అమ్మవారికి బోనాలు శివసతుల ఊరేగింపుతో అమ్మవారిని ఎదురుకొొచ్చి అనంతరం జాల్లా కడవలు ఊరేగింపు తో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అత్యంత వైభవంగా నిర్వహించారు గురువారం అమ్మవారికి బోనాల సమర్పణ, శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహొత్సవం, బోనాలు , ఓడి బియ్యం సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. అలాగే పోతరాజుల విన్యాసం, శివసత్తుల జోష్యం విశేషంగా ఆకట్టుకోగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు దుర్గం వారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా భాస్కర్ స్వామి మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి సంవత్సరం ఎల్లమ్మ తల్లి జమదగ్నిల కళ్యాణ మహొత్సవం మహొత్సవాలు, వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దుర్గం వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు